క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మున్సిపాలిటీతో పాటు సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలకు శనివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏఈ ఎం.వీ.సురేంద్ర నాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని విద్యుత్ స్తంభాల వెంట ఉన్న చెట్లను తొలగించే నిమిత్తం శనివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ హుస్సేన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దుచేయాలి

భూదాన్‌పోచంపల్లి : హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దుచేయాలి సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు మంచాల మధు అన్నారు. మండలంలోని జిబ్లక్‌పల్లిలో శుక్రవారం జరిగిన శ్రీ సాయి మెటల్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలో ఈ చట్టంపై అభ్యంతరాలు చెప్పినా, కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా, బలవంతంగా బిల్లును తీసుకొచ్చిందని విమర్శించారు. సమావేశంలో నాగిల్ల బాలయ్య, యాదయ్య, సత్తయ్య, శ్రీను, వెంకటయ్య, లింగస్వామి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీల ఎన్నిక

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని వంగపల్లి గ్రామంలో గౌడ సంఘం నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కానుగు భిక్షం గౌడ్, ఉపాధ్యక్షుడిగా మాటూరి నర్సింహ గౌడ్, కార్యదర్శిగా కానుగు శ్రీనివాస్ గౌడ్, ఉపకార్యదర్శిగా కానుగు జమ్ము, సభ్యులుగా కానుగు శ్రీశైలం, బుషిగంపల అంజయ్య, గుండ్లపల్లి జహాంగీర్, ఉప్పలయ్య, బొమ్మగాని నర్సయ్య ఎన్నికయ్యారు.

అంబేద్కర్ యువజన సంఘం కమిటీ..

రామన్నపేట : మండలంలోని బోగారం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మేడి క్రిష్ణ, ఉపాధ్యక్షుడిగా మేడి స్వామి, ప్రధాన కార్యదర్శిగా మేడి స్వామి, కోశాధికారిగా మేడి సాయిబాబా సంయుక్త కార్యదర్శిగా మేడి ముఖేష్, సలహాదారులుగా నర్సింహ, మల్లేశం, యాదయ్య, రామలింగం ఎన్నికయ్యారు.

డివిజన్, మండల అధ్యక్షుల ఎన్నిక..

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో అఖిల భారత యాదవ మహాసభ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ డివిజన్, మండల నూతన అధ్యక్షులను ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షుడిగా గుండెబోయిన వెంకటేష్, మండల అధ్యక్షుడిగా చినుకాని మల్లేష్‌లు ఎన్నికయ్యారు. సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య, చిలుకల శ్రీనివాస్, హరిప్రసాద్, నల్ల పర్వతాలు, ఏసుదాసు, ఇస్తారి, నర్సింహ, గునమోని లింగస్వామి, సతీష్, ఇస్తారి, వెంకటేష్, అంజయ్య పాల్గొన్నారు.

మినీ ఫంక్షన్ హాల్ ప్రారంభం

ఆలేరురూరల్ : మండలంలోని మందనపల్లి గ్రామంలో శుక్రవారం మినీ ఫంక్షన్‌హాల్‌ను సర్పంచ్ కోటగిరి పాండరి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జంపాల సత్యనారాయణ, సుంచు మహేందర్, రాములు, కిషన్, జనార్దన్ పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

ఆత్మకూరు(ఎం): బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొరటికల్‌లో పెండెం చంద్రకళ , సిద్దాపురంలో ఏనుగు నరసింహ రెడ్డి మృతి చెందారు. మృతుల కుమారులు పెండెం పురుషోత్తం, ఏనుగు కరుణాకర్‌రెడ్డిలను శుక్రవారం మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, సర్పంచ్ కోల సత్తయ్య, సోలిపురం రాం రెడ్డి, తండ రాములు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మోటకొండూర్: మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు సీస ఇస్తారి, రాములు, సతీష్‌ల తల్లి సీస ఎల్లమ్మ ఇటీవల మృతి చెందింది. శుక్రవారం డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఇల్లందుల మల్లేష్‌గౌడ్, బురాన్, జంగారెడ్డి, మోహన్‌గౌడ్, నర్సింహ, మల్లేష్ పాల్గొన్నారు.

సర్పంచ్‌లకు సన్మానం

మోత్కూరు : మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండలానికి చెందిన సర్పంచ్‌లను ఎంపీపీ రచ్చ కల్పనలక్ష్మీనర్సింహా రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మనోహర్‌రెడ్డి, ఎంపీఓ ఎండీ .రఫూఫ్‌అలీ, వైస్ ఎంపీపీ బి.లక్ష్మి ఉన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని శివారెడ్డిగూడెం సర్పంచ్ పీసర్ల మంజుల మహిపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ నారి రాజేందర్, ఎంపీటీసీ బొక్క అమృత ధర్మారెడ్డిలను శుక్రవారం పలువురు గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాంచంద్రారెడ్డి, సరసాని నర్సిరెడ్డి, రవీందర్‌రెడ్డి, మల్లారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

పాశం భాస్కర్‌కు..

మోత్కూరు : బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన పాశం భాస్కర్‌ను శుక్రవారం మోత్కూరు మండలానికి చెందిన బీజేపీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో నాగార్జున్‌రెడ్డి సోమనర్సయ్య, నరసింహా రెడ్డి, శ్రీనివాస్, సోమయ్య, సతీష్ పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

జిల్లా వ్యాప్తంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు, యువజన సంఘాలు, రాజకీయ పార్టీలు, యూనియన్ సంఘాల కార్యాలయాల వద్ద ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు. పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్


భువనగిరి : జాతీయ జెండాకు వందనం చేస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే


చౌటుప్పల్ : జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఆర్డీఓ జగన్నాథరావు


యాదగిరిగుట్ట: జాతీయ జెండాను ఎగురవేస్తున్న యాదాద్రి ఆలయ ఈఓ రామకృష్ణారావు


ఆలేరురూరల్ : జాతీయ జెండాకు వందనం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


మోత్కూరు : తహసీల్దార్ కార్యాలయంలో..


యాదగిరిగుట్ట రూరల్: ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న అధికారులు


భువనగిరి : బీఆర్ఎస్ కార్యాలయంలో..


భూదాన్‌పోచంపల్లి : తహసీల్దార్ కార్యాలయంలో జెండావిష్కరణలో పాల్గొన్న అధికారులు


చౌటుప్పల్ : జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఏసీపీ మొగిలయ్య


బీబీనగర్ : జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు


మోటకొండూర్ : తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ శాంతిలాల్


భువనగిరి రూరల్ : ఎంపీడీఓ కార్యాలయంలో..


యాదగిరిగుట్ట రూరల్: జెండా ఆవిష్కరిస్తున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి


భువనగిరి : బీజేపీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో..


గుండాల : తహసీల్దార్ కార్యాలయంలో..


తుర్కపల్లి : జాతీయ జెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్ దేశ్యనాయక్


ఆత్మకూరు(ఎం) : తహసీల్దార్ కార్యాలయంలో ..


సంస్థాన్ నారాయణపురం : మండల పరిషత్ కార్యాలయంలో..


రాజాపేట : తహసీల్దార్ కార్యాలయంలో..


అడ్డగూడూరు : జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ శేషగిరి రావు


భూదాన్‌పోచంపల్లి : బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో..


మోత్కూరు : మున్సిపల్ కార్యాలయంలో..


బొమ్మలరామారం : జెండావిష్కరణలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు


వలిగొండ : తహసీల్దార్ కార్యాలయంలో..


రామన్నపేట : జాతీయ జెండాకు వందనం చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు


చౌటుప్పల్ : బీజేపీ కార్యాలయంలో..


భువనగిరి : సీపీఐ జిల్లా కార్యాలయం వద్ద..


భువనగిరి : జాతీయ జెండా ఎగురవేస్తున్న శివసేన పార్టీ నాయకులు


బీబీనగర్ : ఎంపీడీఓ కార్యాలయంలో..


భువనగిరి : ఏఐటీయూసీ ధ్వర్యంలో..

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1998–99 బ్యాచ్ పూర్వ విద్యార్థులు శుక్రవారం ధర్మోజిగూడెం గ్రామంలోని జయ గార్డెన్స్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాసవీక్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

భువనగిరి రూరల్ : వాసవీ క్లబ్, యాదాద్రి వాసవీక్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం శుక్రవారం భువనగిరి మండలం వడాయిగూడెంలో గల వైఎల్ఎన్ఎస్ వాసవీ నిత్యాన్నదాన సత్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వాసవీ క్లబ్ ద్వారా నిర్వహిస్తున్న సేవలు అమోఘమన్నారు. ముున్ముందు సేవలను మరింత విస్తరించాలని కోరారు. అనంతరం నూతన అధ్యక్షుడు ఆకుల రమేష్, జీడిగం లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శులు గుజ్జాల మహేష్, సుగ్గుల చంద్రశేఖర్, కోశాధికారులుగా కటకం కృష్ణ, సోమ బెనారస్‌లచే ప్రమాణస్వీకారం నిర్వహించారు. హరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయ గోశాలకు ట్రాక్టర్ గడ్డి వితరణ చేశారు. కార్యక్రమానికి చైర్మన్‌గా పాలకుర్తి వేణుమాధవ్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వాసవీక్లబ్ అంతర్జాతీయ అధ్యక్షుడు రవిచంద్రన్, ఎగ్జిక్యూటివ్ ఉపాధ్యక్షుడు ఇరుకుల రామకృష్ణ, కార్యదర్శి డాక్టర్ హెచ్ఎస్ నాగభూషణం, ఐత రాములు, ఆగిడి వెంకటేశం, పాత సుదర్శన్, ముత్యాల శంకర్, సతీష్, కోటగిరి రామకృష్ణ, విజయలక్ష్మి, వీరయ్య, కమలాకర్, వేణుమాధవ్, లక్ష్మయ్య, విజయలక్ష్మి, ప్రభాకర్, సోమశేఖర్, శ్రీధర్ పాల్గొన్నారు.


ప్రమాణస్వీకారం చేస్తున్న వాసవీక్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు

హెడ్ కానిస్టేబుల్ శ్రీశైలానికి సేవా పురస్కారం

మోత్కూరు : గణతంత్ర దినోత్సవం సందర్భంగా మోత్కూరు పోలీస్ స్టేషన్‌లో అత్యుత్తమ సేవలందించిన హెడ్ కానిస్టేబుల్ శ్రీశైలంకు శుక్రవారం ఎస్ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి ఉత్కృష్ట సేవా పతకం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విధి నిర్వహణలో అత్యంత ప్రతిభ కనబరిచిన పోలీస్ సిబ్బందికి ఈ పతకం అందజేస్తారని తెలిపారు. సేవా పతకం అందుకున్న శ్రీశైలంను పలువురు పోలీస్ సిబ్బంది అభినందించారు.

బోరెడ్డి సరోజనమ్మకు నివాళి

తుర్కపల్లి: మండల కేంద్రానికి చెందిన బోరెడి సంతోష్‌రెడ్డి తల్లి బోరెడ్డి సరోజనమ్మ ఇటీవల మృతి చెందింది. శుక్రవారం ఆమె దశదినకర్మ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, సీపీఆర్ఓ బోరెడ్డి అయోధ్యరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కుడుదుల నగేశ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జిట్టా బాలకృష్ణా రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, బోరెడ్డి రాంరెడ్డి, పడాల చంద్రం, శంకర్‌నాయక్ ఉన్నారు.

నేటినుంచి ఉర్సు

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మాసాయిపేట గ్రామంలోని హజ్రత్ సయ్యద్ యాకుబ్ షావలి ఉర్సే షరీఫ్ దర్గా ఉర్సు శనివారం నుంచి ప్రారంభం కానున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు ఎండీ యాకుబ్, ఎండీ చినబాబు, ఎండీ బోలే పాషా, ఎండీ జహంగీర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 27న గంధం ఊరేగింపు, 28న దీపారాధన ఉంటుందని తెలిపారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

అడ్డగూడూరు : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండల పరిధిలోని చిన్నపడిశాల , జానకీపురం గ్రామాల్లో రూ.17 లక్షల వ్యయంతో నిర్మించనున్న మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని మానాయికుంట గ్రామం నుంచి చౌల్లరామరం, చిన్నపడిశాల మీదుగా జానకీపురం గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కొప్పుల మోహన్‌రెడ్డి, జోజి ఎంపిటీసీ మెర్రి బాలమ్మ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్య, ఇంటికాల చీరంజీవి, సింగిల్ విండో డైరెక్టర్ కొప్పుల నిరంజన్ రెడ్డి, గూడెపు నాగరాజు, మొర్రి శ్రీను పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

ఉత్తమ ఫలితాలు సాధించాలి

ఆత్మకూరు(ఎం): విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సమకూర్చిన పరీక్ష ప్యాడ్లను శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎంపీటీసీ యాస కవిత, కోరె బీరప్ప, ఉప సర్పంచ్ నవ్య పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్లు..

గుండాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్ పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఐతరాజు గిరివర్ధన్, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ షర్ఫోద్దిన్, ఆల్డా డైరెక్టర్ ఇమ్మడి దశరథ గుప్తా, ఎస్ఎంసీ చైర్మన్ అబ్బాస్, సీఆర్పీ లింగయ్య, నాయకులు సీహెచ్.రామచంద్రయ్య, పి.వెంకన్న, చిందం ప్రకాష్ పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

రామన్నపేట : యువత క్రీడల్లో రాణించాలని ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడ మహేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని వెల్లంకి గ్రామంలో ఫోర్‌ఎస్‌హెచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు శుక్రవారం నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో అయిటిపాముల పెద్దులు, నరేష్, పరమేష్, కొండల్‌రెడ్డి, భాస్కర్, కిరణ్‌కుమార్, సైదులు పాల్గొన్నారు.

చిన్నారులకు ప్లేట్ల పంపిణీ

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని సాయిబాబా కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రం చిన్నారులకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు పల్లపు సమ్మయ్య ప్లేట్లు, స్వీట్లు, బిస్కెట్లు, అరటి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సురేష్, పట్టణ అధ్యక్షుడు కొణతం నరేందర్, గుండు శ్రీను, కూరెళ్ల నవీన్, రాంపాక పరశురాములు, పల్లపు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

శాంతిమార్గంలో నడవాలి

యాదగిరిగుట్ట: ప్రతిఒక్కరూ శాంతిమార్గంలో నడవాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. పట్టణంలో శుక్రవారం నిర్వహించిన వరంగల్, సికింద్రాబాద్ శాఖల 48వ దివ్య జీవన సంఘం మహాసభలో పాల్గొని మాట్లాడారు. ఎంత సంపాదించమనేది కాదు ఎంత ప్రశాంతమైన జీవితం గడిపామనేదే ముఖ్యమన్నారు. యాదాద్రి పుణ్యక్షేత్రంలో ఇలాంటి మహాసభలు జరగడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో దివ్య జీవన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవ ప్రతిఒక్కరి బాధ్యత

వలిగొండ : సమాజ సేవ ప్రతిఒక్కరి బాధ్యత అని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షుడు విరహత్ అలీ అన్నారు. శుక్రవారం మండలంలోని పులిగిల్లలోని ప్రైమరీ, జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. గట్టు శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న సేవా భారత్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ప్రతి విద్యార్థికి అందించనున్న బాదంపాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ జక్క వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ బండారు ఎల్లయ్య, ప్రధానోపాధ్యాయులు మిర్యాల శ్రావణ్ కుమార్, చేయూత ఫౌండేషన్ చైర్మన్ వాకిటి రాం రెడ్డి, శ్రావణి శంకర్ , రవీందర్ రెడ్డి, సింహ, లక్ష్మి శేఖర్, అనంతరెడ్డి, కొమ్మిడి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

గ్రంథాలయ భవనం ప్రారంభం

చౌటుప్పల్ : మండల పరిధిలోని నేలపట్ల గ్రామంలో దివీస్ పరిశ్రమ సహకారంతో రూ.7.80లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రంథాలయ భవనాన్ని శుక్రవారం సర్పంచ్ చౌట వేణుగోపాల్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తడక పారిజాతమోహన్, ఉపసర్పంచ్ రంగం అంబాలు, వార్డు సభ్యులు నాగేష్, అరుణ, స్వాతి, వాణి, లావణ్య, లలిత, సుమలత, లింగేశ్వర్, శ్రీనివాసులు, యాదయ్య, కప్పల శ్రీనివాస్, నర్సింహ్మా, అంజనేయులు, కుమార్, కోటేశ్వర్, దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, సాయికృష్ణ పాల్గొన్నారు.

కంప్యూటర్ బహూకరణ

భువనగిరి రూరల్ : మండలంలోని అనంతారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు శుక్రవారం బద్దం రంగారెడ్డి, కృష్ణారెడ్డిలు కంప్యూటర్, ప్రింటర్, సౌండ్‌సిస్టమ్స్‌ను ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు పక్కీరు కొండల్‌రెడ్డి, సర్పంచ్ చిందం మల్లికార్జున్, ఎంపీటీసీలు సామల వెంకటేశం, రంగారెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని వంగపల్లి గ్రామంలో కేసరి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు శుక్రవారం అసోసియేషన్ అధ్యక్షుడు రేగు బాలనర్సయ్య బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ముత్తయ్య, ఎస్ఎంసీ చైర్మన్ ఎడపల్లి ఆంజనేయులు, నర్సింగరావు, నాగయ్య, భూక్యా శ్రీనివాస్, అనిల్, సంతోష్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : జనని స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శుక్రవారం టెస్ట్ కన్వీనర్ కమలాకర్ ప్రతిభ కనబరిచి విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

సౌండ్ సిస్టమ్ అందజేత

యాదగిరిగుట్ట: మున్సిపాలిటీ పరిధిలోని యాదగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు శుక్రవారం కాంగ్రెస్ నాయకుడు బూడిద నాగరాజు రూ.15వేల విలువ చేసే సౌండ్ సిస్టమ్‌ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆకుల గణేష్, రాచకొండ జానకిరాములు, చిత్తర్ల కృష్ణ, ర్యాకల రాజు, ఎరుకల చైతన్యగౌడ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

గుండాల : మండలంలోని సుద్దాల గ్రామ సర్పంచ్ గూడ ఉపేంద్రరవి బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బడక వెంకన్న కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షుడు నాయిని కృష్ణారెడ్డి, గూడ రవి, రాంరెడ్డి, వీరస్వామి, నర్సింహా చారి, శ్రీధర్‌రెడ్డి, రాజాలు, నర్సయ్య, డాక్టర్ యాదగిరి, భిక్షపతి పాల్గొన్నారు.